31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 29 అక్టోబర్ 2025 పేజీలు : 8

## నివాళులు అర్పించిన మంత్రులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 28 :** సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ పార్థివ దేహానికి కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు డా. జి. వివేక్ వెంకటస్వామి , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు.మంత్రి హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సత్యనారాయణ ప్రజా సేవలో నిజాయితీగా, సాదాసీదాగా జీవించి అందరికీ ఆదర్శంగా నిలిచారని వారు గుర్తుచేశారు.ఈ సందర్భంలో కుటుంబ సభ్యులు, బంధువులు, రాజకీయ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## హుస్సేన్ సాగర్‌లో జాతీయ స్థాయి కెనో స్ప్రింట్ రేసుక్రీడలు

- **జెండా ఊపి ప్రారంబించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 28 :** జాతీయ స్థాయి కెనో స్ప్రింట్ రేసు పోటీల్లో గిరిజన విద్యార్థి యువత తమ ప్రతిభను చాటు కునేందుకు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ వేదిక కావడం సంతోషం గా ఉందని,రాష్ట్ర సాఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, తెలంగాణ గిరిజన సాంస్కృతిక పరిశోదన శిక్షణ సంస్థ, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ సంయుక్తం గా నిర్వహిస్తున్న జాతీయ కెనో స్ప్రింట్ రేసు పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి అడ్లూరిజెండా ఊపి ప్రారంభించారు.హుస్సేన్ సాగర్ లో జరిగే ఈ పోటిల్లో పదిరాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొంటు న్నాయని,క్రీడలు గిరిజనయువతలోఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ,స్వావలంబనకు మార్గంచూపుతాయని ,క్రీడారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు.హుస్సేన్‌సాగర్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి కెనో స్ప్రింట్ రేసులు తెలంగాణ గిరిజన యువత ప్రతిభకువేదిక గా నిలుస్తాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతిభావంతులైనక్రీడాకారులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలతో క్రీడా రంగాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్తామని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. ఐఏఎస్ అధికారి సబ్యసాచి ఘోష్ మాట్లాడుతూ.క్రీడలు యువతలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, నిరంతర సాధన,శాస్త్రీయ శిక్షణా విధానాలు అను సరించడంద్వారాఅంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.జిల్లాకలెక్టర్ హరిచందన మాట్లాడుతూ. క్రీడలతో మాన సిక ఉల్లాసం, శారీరకదృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని గెలుపు ఓటములను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ జాతీయ కెనో స్ప్రింట్ రేసుల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, అస్సాం, పంజాబ్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల జట్లు పాల్గొన్నాయి.గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర రెడ్డి, సంస్థ డైరెక్టర్ డా. సముజ్వల మాట్లాడుతూ.ఈ పోటీలు గిరిజన యువతకు ప్రేరణగా నిలిచి, తెలంగాణ క్రీడా చరిత్ర లో కొత్త అధ్యాయానికి నాందిగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి, తదితర ఉన్నతా ధికారులు పాల్గొన్నారు.

## క్రిప్టో కరెన్సీకి మోసానికి ప్రభుత్వ డాక్టర్ శ్రీనివాస్ ఆత్మహత్య



**చురకలు విలేఖరి,కరీంనగర్, అక్టోబర్, 28 :** స్నేహితులను నమ్మి ఫండ్‌లో పెట్టుబడి పెట్టి అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య.కరీంనగర్ నగారంలో క్రిప్టో కరెన్సీ మోసానికి ప్రభుత్వ వైద్యులు బలయ్యారు.ప్రతిమ ఆసుపత్రిలో అనస్తీషియా (మత్తు) వైద్యుడిగా పనిచేస్తున్న డాక్టర్ ఎంపటి శ్రీనివాస్ మత్తు ఇంజక్షన్ తీసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మంకమ్మ తోటకు చెందిన శ్రీనివాస్ గతంలో చొప్పదండి మెడికల్ ఆఫీసర్‌గా పనిచేశాడు.శ్రీనివాస్ భార్య విప్లవశ్రీ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలుగా విధులు నిర్వహిస్తున్నారు.తరచూ బ్యాంక్ అధికారులు ఇంటికి రావడంతో తట్టు కోలేక ఆత్మహత్య చేసుకున్నాడని భార్య విప్లవశ్రీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్నేహితులతో కలిసి మెటాఫండ్‌లో డబ్బులు పెట్టాడని,కరుణాకర్, కిరణ్, గణేష్ అనే స్నేహితులకు కోట్లలో డబ్బులు ఇచ్చాడని భార్య ఆరోపించారు. తీసుకున్న రుణం చెల్లించకపోవడంతో బ్యాంక్ ఉద్యోగుల వేధింపులు, స్నేహితు లు డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు బందువులు తెలిపారు. పలురకాల బిజినెస్ లలో గణేష్,కిరణ్,కరుణాకర్‌లు శ్రీనివాస్‌తో డబ్బులు పెట్టించి మోసం చేశారని ఆరోపించారు.వైద్యవృత్తిలో ఉండడంతో బ్యాంక్ రుణాలు తీయించారని చెప్పారు .సుమారు మూడు కోట్ల రూపాయల వరకు అప్పులు అయినట్లు తెలిపారు. గత పదేళ్లుగా ఈఎంఐలు కట్టలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.

## జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- **జగిత్యాల మున్సిపాలిటీకి అత్యధికంగా రూ. 62.50 కోట్ల నిధులు**
- **జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, అక్టోబర్ 28 :** జగిత్యాల నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామని, జగిత్యాల మున్సిపాలిటీకి అత్యధికంగా రూ. 62.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళ వారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నిలిచిపోయిన డబుల్ బెడ్ రూం ఇండ్ల అభివృద్ధి పనుల కోసం వినతి పత్రం అందజేశానని, అదే రోజు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. జూన్ చివరి వారంలో రూ.32కోట్ల నిధులు మంజూరు కావడంతో కరెంట్, డ్రైనేజీ వివిధ అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. అమృత్ స్కీమ్ లో మంచి నీటి సరఫరా కార్యక్రమం చేపట్టామని,నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ జగిత్యాల లో విలీనం చేశామన్నారు.దీపావళి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అభివృద్ధికి నిధులు కోరానని,రూ.62 కోట్ల పైన నిధులు మంజూరు చేశారని,8 ప్యాకేజీ లలో ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగిందన్నారు.అర్బన్ హౌసింగ్ కాలనీ కోసం రూ.20 కోట్లు నిధులకు, ప్రతిపాదనలు పంపడం జరిగిందని, జగిత్యాల పట్టణానికి తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక నిధులు మంజూరు చేయటం ఆనందదాయక మన్నారు.జగిత్యాల పట్టణం జిల్లాకు గుండె లాటిందని, ముఖ్యమంత్రికి జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కుదింపుకు గురైన జగిత్యాల విస్తీర్ణం పెరిగేలా ధరూర్,తిప్పన్న పెట్, లింగంపెట్, హస్నాబాద్ మోతే, టిఆర్ నగర్, నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనిల్లోని

2లో

## ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- **యాజమాన్య హక్కులు లేకుండానే రూ.100 కోట్ల ఆస్తి అక్రమంగా కబ్జా పెట్రోల్, డీజీల్, కిరోసిన్ పంపు కోసం కేటాయిస్తే.. వారసత్వ ఆస్తిగా పంపకాలు**
- **ఆ స్థలాన్ని ప్రజావసరాలకు వినియోగించాలి మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అక్రమ ఆస్తుల స్వాధీనం కోసం ముఖ్యమంత్రికి లేఖ రాశా**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 28 :** ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, యాజమాన్య హక్కులు లేకుండా రూ.100 కోట్ల ఆస్తి అక్రమంగా కబ్జా గురైందని,పెట్రోల్,డీజీల్,కిరోసిన్ పంపు కోసం కేటాయిస్తే..వారసత్వ ఆస్తిగా పంపకాలు చేశారని,అక్రమం గా వినియోగిస్తున్న 20 గుంటల స్థలాన్ని మున్సిపల్ స్వాధీనం చేసుకోవాలని,ఆ స్థలాన్ని ప్రజావసరా లకు వినియోగించాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో యావర్ రోడ్డు విస్తరణ ప్రధానమని,1994లో మాస్టర్ ప్లాన్ అమలుకోసం రోడ్డు 60ఫీట్లు వరకు ఆమోదం పొందగా,సహజంగా భూసేకరణ చేస్తే నిజమైన యాజమాన్య హక్కులు ఉంటే,పరిహారం చెల్లించాల న్నారు.రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారిని బుజ్జగించి, ఒప్పించి, మెప్పించి 60 ఫీట్ల వరకు విస్తరించామని,టవర్ రోడ్డు సైతం విస్తరించామన్నారు. 100 ఫీట్ల రోడ్డు విస్తరణ కోసం

2లో

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి,జగిత్యాల,అక్టోబర్ 28 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన ఉరుమళ్ళ ఎల్లారెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందగా, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళవారం ఎల్లారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి, మృతుని కుమారులు ఉరుమళ్ల వేణు, కిరణ్ లను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ మంత్రి వెంట మాజీ సర్పంచ్ తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాధవరెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు కృష్ణ హరి,ఇప్ప మహిపాల్ రెడ్డి,పెయ్యాల రాజు,ఇప్ప గంగారెడ్డి,పెయ్యాల నరసింహారెడ్డి,మాధవరెడ్డి,మౌలానా,ఉపేందర్ రెడ్డి,లింగారెడ్డి,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు పెగడపల్లి మండల అధ్యక్షులు పెగడపల్లి గ్రామ రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు కాసం శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుల రంజిత్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 28 :** మహాశక్తి ఆలయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను ఆకుల రంజిత్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని బీజేపీ కార్యకర్తల పరిస్థితి, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి బండి సంజయ్‌తో చర్చించారు. కార్యకర్తల బలోపేతం దిశగా పార్టీ మరింత కృషి చేస్తుందని రంజిత్ తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్,28 :** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మంగళవారం మృతి చెందగా ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం హరీష్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్,మాజీ మంత్రులు కేటీఆర్,వివేక్‌లతో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మొదటి పేజీ తరువాయి...**

మునిసిపల్ లో ప్రతిపాదనలు చేసినా అప్పటి ప్రభుత్వ పాలనలో అమలుకు నోచుకోలేదని, అనంతరం మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందిందని,న్యూ బస్టాండ్ వద్ద 1952 ప్రాంతంలో పెట్రోల్, డీజిల్, దుకాణం లేకపోవడంతో ప్రజా అవసరాల కోసం దారం వీర మల్లయ్య కు 20 గుంటల భూమిని మున్సిపల్ కేటాయించిందని,కేవలం పెట్రోల్, డీజిల్, కిరోసిన్ ఔట్లెట్ ఏర్పాటు చేయడం కోసం కేటాయించారని, పెట్రోల్ బంక్ కేవలం 4 గంటలు మాత్రమే ఉపయోగిస్తున్నారని,1952 లో మున్సిపల్ 20 గుంటలు పెట్రోల్ డీసెల్ కిరోసిన్ పంపు ఏర్పాటు కోసంకి బాల రు.2,000విలువతో కేటాయించిందన్నారు. భూమికి సంబంధించిన పత్రాలు సమర్పించాలని మున్సిపల్ కోరినా,దారం వీరమల్లయ్య జీవిత కాలంలో ఎటువంటి ఆధార పత్రాలు సమర్పించ లేదని,కిబాల 1975 వరకు మున్సి పాలిటీకి సమర్పించలేక పోయారని,దారం వీరమల్లయ్య మరణానంతరం వారి వారసులు కిబాలాను తెర పైకి తీసుకువచ్చారని, కిబాల 1952లో కేటాయించినట్లు పేర్కొనగా,1958లో పత్రం తయారీ అయినట్లు తేలింద న్నారు.మున్సిపాలిటీ నోటీసులు జారీ చేయటంతో ఆక్రమణ దారులు కోర్టును ఆశ్రయించడం జరిగిందని, అక్రమణదారులు ఇంజెక్షన్ కోసం వెళ్ళారని, కానీ ఏనాడు యాజమాన్య హక్కుల టైటిల్ కోసం కోర్టులను ఆశ్రయించలేదన్నారు. దారం వీర మల్లయ్య వారసులకు కోర్టులు ఎక్కడ కూడా యాజమాన్య హక్కులు నిర్ధారించలేదని,2004లో మున్సిపల్ ఆస్తులు రక్షించాలని, అక్రమదారులను తొలగించాలని, జగిత్యాల మున్సిపల్ సబ్ కమిటీ వేయగా, వివిధ అంశాలు పరిశీలించి, కి బాల అనుమాస్పదంగా ఉందని తేల్చారన్నారు. భూమి కూడా కేవలం పెట్రోల్ డీసెల్ కిరోసిన్ కోసం మాత్రమే కేటాయించారని, పెట్రోల్ బంక్ కేవలం 4 గుంటల్లో మాత్రమే ఏర్పాటు చేశారని, మిగిలిన 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ కౌసిల్ నంబర్ 140 ద్వారా తీర్మానం చేసిందన్నారు. యాజమాన్య హక్కులు లేకుండానే క్రయ, విక్రయాలు చేశారని, వీరమల్లయ్య సోదరుడు పురుషోత్తం వారసత్వ ఆస్తిగా భాగాలు చేసుకున్నారని, రెవెన్యూ రికార్డులలో 1954- 55 కాశ్ర పహానిలో గానీ, పహానిలోగాని పేరు నమోదు కాలేదని, కేవలం కబ్జా కాలంలో మాత్రమే పేర్కొన్నారన్నారు.మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు యాజమాన్య హక్కులను గమనించడం లేదన్నారు.రోడ్డు విస్తరణకు పెట్రోల్ బంక్ వద్ద జనరేటర్ గది తొలగించాలని నోటీసు ఇస్తే, మంచాల కృష్ణ రిట్ పిటిషన్ వేశారని,పెట్రోల్ పంపు కోసం కేటాయించిన భూమి మినహా 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలనే మున్సిపల్ తీర్మానం 140 రద్దు చేయాలని మరో రిట్ వేశారని, మున్సిపల్ 140 తీర్మానం రద్దు చేయాలనే రిట్ చెల్లదని, యాజమాన్య హక్కుల కోసం సివిల్ కోర్టు కు వెళ్లాలని కోర్టు ఆదేశించిందన్నారు. రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రొసీజర్ ఫాలో కావాలని మాత్రమే కోర్టు సూచించిందని,1952 లో పెట్రోల్ డీజీల్, కిరోసిన్ పంపు కోసం భూమి కేటాయించినట్లుగా పేర్కొనగా, 1958 లో అమలు చేసినట్లు గా ఉందని కోర్టు తెలిపిందని, కిబాలను దారం వీర మల్లయ్య మున్సిపల్ కు జీవిత కాలం సమర్పించకాపోవడం కిబాల అనుమానంగా ఉందని ప్రకటించిందన్నారు. దారం పురుషోత్తం ఒక సందర్భంలో యాజమాన్య హక్కులు లేవని కబ్జాలో మాత్రమే ఉన్నామని చెప్పారని, దారం వీర మల్లయ్య కబ్జా లో మాత్రమే ఉన్నారని, యజమాని అయి ఉంటే పట్టదార్ కాలం నంబర్ 8 లో నమోదు చేసేవారని,పిటిషనర్ కోర్టుకు సమర్పించిన పత్రంలో సైతం పట్టాదారు కాలమ్ లో పేరు లేనిది సమర్పించారని కోర్టు పేర్కొందన్నారు. సహజంగా మున్సిపాలిటీ ప్రభుత్వ అనుమతి లేకుండ భూమి కేటాయించ రాదని, ప్రభుత్వ అనుమతి పొందినట్టు ఏవిధమైన ఆధారం లేదని, మున్సిపల్ కౌన్సెల్ చేసిన తీర్మానం ఇప్పటికీ తీర్మానం అమల్లో ఉందని,దారం వీర మల్లయ్య వారసులు యాజమాన్య హక్కులు ధృవీకరించుకోలేదని, పహనీలో పేరు నమోదు కాలేదని, కిబాలా అనుమానంగా ఉందన్నారు. యాజమాన్య హక్కుల ధృవీకరణ కోసం కోర్టు కక్షిదారులకు సూచనలు చేసిందని, కోర్టు తీర్పు వచ్చి 16 సంవత్సరాలు అవుతుందని, ఇప్పటి వరకు కోర్టును ఎందుకు ఆశ్రయించ లేదన్నారు.ఉద్దేశపూర్వకంగా కోర్టును ఆశ్రయించడం లేదని, యాజమాన్య హక్కులు ధృవీకరించు కోకపోతే 20 గుంటల పై ఆస్తి హక్కు ఉండదని, ఏ విధమైన యాజమాన్య హక్కులు లేకుండా సుమారు 100 కోట్ల ఆస్తిని అక్రమంగా అనుభవిస్తు న్నారని, హైకోర్టు ఉత్తర్వులు సైతం దారం వీర మల్లయ్య వారసులకు వ్యతిరేకంగా ఉన్నాయని,మున్సిపాలిటీ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, పట్టణంలో రోడ్డు విస్తరణలో పెట్రోల్ బంక్ జనరేటర్ ప్రధాన ఆటంకంగా మారిందని, పెట్రోల్, డీజిల్, కిరోసిన్ కోసం కేటాయించిన భూమిని ఇతర అవసరాలకు వినియోగించడం చట్టపరంగా చెల్లదన్నారు.నిజంగా యాజమాన్య హక్కులు ఉంటే కోర్టును ఎందుకు ఆశ్రయించలేదని ప్రశ్నించారు.జగిత్యాల పట్టణంలోని మున్సిపాలిటీ కి చెందిన సర్వే నంబర్ 138 లో ఏవిధమైన యాజమాన్య హక్కులు లేకుండా అక్రమ స్వాధీనంలో ఉన్న ఆస్తులను మున్సిపల్ స్వాధీనం చేసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు లేఖలు రాస్తామన్నారు. ప్రభుత్వ ఆస్తులు రక్షింప చేయడం ప్రతి పౌరుడి, ప్రతి ప్రజా ప్రతినిధి బాధ్యత అని పేర్కొన్నారు.

## జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి...**శివారు ప్రాంతాలను సర్వే నంబర్లను కలపడం వల్ల ప్రభుత్వ స్థలం కూడా పెరిగిందన్నారు. రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించి, భవిష్యత్ తరాలకు అనుగుణంగా విస్తరిస్తామని, వచ్చే ఎన్నికల కోసం కాదు వచ్చే తరం కోసం పని చేయాలన్నారు. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ వచ్చిన తర్వాత ఇబ్బందులు ఉంటే తెలుపాలని, డ్రాఫ్ట్ ఆమోదం పొందితే మాస్టర్ ప్లాన్ అమలు చేయడం జరుగుతుందని, యావర్ రోడ్డు విస్తరణ కూడా ప్రభుత్వం దృష్టిలో ఉందని, విస్తరణకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం సహకారం ఉండాలని, జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, అసాధ్యం అనుకున్న పనులను ప్రజలు, అధికారులు, మంత్రులు, ముఖ్యమంత్రి సహకారంతో సాధ్యం చేస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానని,జిల్లా కేంద్రంగా మూడు జాతీయ రహదారులు మంజూరు అయ్యాయన్నారు. పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, కోళ్లవాగు కూడా చివరి దశలో ఉందన్నారు. డ్రైనేజీ రోడ్లు కరెంట్ వసతుల కల్పన కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, రూ. 140 కోట్ల తో జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వచ్చే ఏడాదిలోగా పనులు పూర్తి అవుతాయన్నారు.ప్రభుత్వ స్థలాలు ఎవరూ అక్రమించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని,అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి, అడ్లూరి లక్ష్మణ్ కు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు బాలే శంకర్, డిష్ జగన్,కుసరి అనిల్,చెట్పల్లి సుధాకర్. గుర్రం రాము, చందా పృథ్వీ,పిట్ట ధర్మరాజు, జుంబర్తి రాజ్ కుమార్, శ్రీనివాస్, అహ్మద్, పెద్దింటి రాజు, ఆరుముల్ల పవన్, ప్రభాత్ సింగ్ ఠాకూర్, పోకునుక మహేష్, రంగు మహేష్,యంఏ ఆరిఫ్, ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో జరిగే సర్దార్ ఐక్యత మార్చ్ విజయవంతం చేయండి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 28 :** స్వాతంత్ర్య సమర యోధులు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న కరీంనగర్ నగరంలో బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుండి టవర్ సర్కిల్ వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు అధ్యక్షతన మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ లో సర్దార్ ఐక్యత మార్చ్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని 560 సంస్థానాలను ఒక్క జెండా కిందకు తెచ్చి, భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తుముల శ్రీనివాస్, బిజెపి మాజి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, బిజెపి సీనియర్ నాయకులు సబ్బని రమేష్, అంకటి వాసు, పారుపల్లి కొండల్ రెడ్డి, డోరి ఐలయ్య, భూత్ అధ్యక్షులు క్యాస వెంకటేష్, రాజేష్ ఖన్నా, దేవేంద్ర, మాడిశెట్టి మల్లేశం, గుర్రం సంతోష్, తుర్పాటి రాజశేఖర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరికోత యంత్రాల యజమానుల సూచనలు పాటించాలి

**-ఇబ్రహింపట్నంలో వరి కోతలపై అవగాహన సమావేశంలో తహశీల్దార్ వరప్రసాద్, వ్యవసాయ అధికారి రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (28) :** జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఇబ్రహీం పట్నం మండలకేంద్రంలోని తహసిల్ కార్యక్రమంలో మంగళవారం తాసిల్దార్ వరప్రసాద్,మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ హార్వెస్టర్ యజమానులుతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వరికోతల పై పలు సుచనలు యాజమానులకు చేశారు.వరి పంట పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోతలు చేపట్టాలని,హార్వెస్టర్ యొక్క ఆర్‌పియం 18-19 మధ్యలో ఉంచి వరి కోతలు చేపట్టాలని,వరి కోతల సమయంలో బ్లోవర్ తప్పని సరిగా ఆన్‌లో ఉంచాలని,గేర్ ఎ2-బి1 లో ఉంచి నడపాలని,నేల నుండి 4-5 సెంటిమిటర్ల ఎత్తులో వరి కోతలు చేపట్టినట్లయితే మట్టి పెల్లలు చెత్త చెదారం రాకుండా ఉంటాయని, హార్వెస్టర్ యొక్క వేగం స్థిరంగా ఉంచాలని,ఒకేసారి వేగంగా ఒకేసారి వేగం తగ్గించి పూర్తి నెమ్మదిగా నడపరాదనీ,హార్వెస్టర్ యొక్క సీవ్ మరియు బ్లోయర్ ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాలని,జాగ్రత్తలు పాటించి నట్లయితే నాణ్యమైన ధాన్యాన్ని పొందవచ్చని తప్పనిసరిగా సూచనలు పాటించాలని యజమానులకి అదికారులు సుచించారు.ఈ కార్యక్రమంలో సహకారసంఘ చైర్మన్ బద్దం గోఫి,ఆర్ ఐ లు రెవంత్ రెడ్డి,రమేష్ పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఎంపీఓ రామకృష్ణ రాజు సస్పెన్షన్

**-సమాచారం లేకుండా విధులకు గైరుహాజరు**
**-అక్టోబర్ 18న జిల్లా కలెక్టర్ పర్యటనలో కానరాని ఎంపిఓ**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఎంపీఓ రామకృష్ణ రాజును సస్పెండ్ చేస్తూ కలెక్టర్ సత్య ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ 18 న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఇబ్రహింపట్నం మండలంలోని డబ్బా, వర్షకొండ, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పర్యటించారు. డబ్బా, వర్షకొండ గ్రామాల ఇందిరమ్మ ఇళ్లకు క్లస్టర్ అధికారి అయిన ఎంపీవో రామకృష్ణ రాజు విధులకు గైర్హాజరయ్యారు. సమాచారం లేకుండా విధులకు హాజరుకాక పోవడాన్ని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ ఎంపిఓను సస్పెండ్ చేశారు.బీర్పూర్ మండలంలో ఎంపీవోగా పనిచేసిన సమయంలోనూ రామకృష్ణ రాజుఇలాగే సస్పెండ్ అయినట్లు సమాచారం.విదినిర్వహణలో తరుచు సమయపాలన లేదని,గ్రామ ప్రత్యేక అధికారి గా ఉన్న ఎంపిఓ గ్రామలకు సైతం వెళ్ళేవారు కాదని సమాచారం.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణలు వేగవంతంగా పూర్తి చేయాలి

**-ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సిహెచ్ గణేష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (28) :** ఇందిరమ్మ ఇంటి నిర్మాణలు వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా ఇబ్రహి ంపట్నం ఎంపిడిఓ సిహెచ్ గణేష్ అన్నారు. మంగళవారం ఇబ్రహింపట్నం మండలంలోని అమ్మకపెట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ను ఎంపిడిఓ పరిశీలించారు.లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలన్నారు.ఇందుకోసం గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.పథకంపై అధికారులకు తగిన సూచనలు చేశారు.అంతకు ముందు గ్రామ పంచాయతీ కార్యలయం,అంగన్వాడీ కేంద్ర లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, కాంగ్రెస్‌పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కాశీరెడ్డి బస్కర్ రెడ్డి, అంగన్వాడీ టిచర్ నవత తదితరులు పాల్గొన్నారు.

# కార్తికంలో చేసే కర్మలు జన్మజన్మల పాప హరణాలు

**-ఆధ్యాత్మిక ప్రాసంగికులు డాక్టర్ సంగన భట్ల**



**రామ కిష్టయ్య సంగన భట్ల**

కార్తీక మాసం మానవ జీవితంలో ఆధ్యాత్మిక పురోగతికి ఎంతో ఉపయోగ పడే మాసమని,ఈ మాసంలో చేసే కర్మల ద్వారా మనం మన జీవితాలను మరింత అర్ధవంతంగా మార్చుకో వచ్చునని ప్రముఖ సంస్కృతాంధ్ర పండితులు,కవి,రచయిత,నటులు, చారిత్రక పరిశోధకులు,నాటక దర్శకులు,విశ్రాంత ప్రాచార్యులు, ఆధ్యాత్మిక ప్రాసంగికులు,విశేషించి పురాణ ప్రవచకులు,బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ సంగన భట్ల నర్సయ్య ఉద్ఘాటించారు.ధర్మపురి క్షేత్రంలో శ్రీ శారదా మహిళా మండలి ఆధ్వర్యం లో...మండలి భవనంలో, నిర్వహించిన కార్తీక పురాణ సప్తాహ కార్యక్రమంలో స్కాంద పురాణ అంతర్గత కార్తిక మాస మహాత్మ్యం పురాణ ప్రవచనంగా వించారు.ఈ సందర్భంగా తమ బహుముఖ వికసిత విజ్ఞాన ఆధారంగా కార్తిక మాస ప్రత్యేకతను వివిధ పురాణాల నేపథ్యంలో సోదాహరణంగా వివరించారు.కార్తిక మాసం హిందువుల కు ఎంతో పవిత్రమైన మాసమని,ఈ మాసంలో శివుడు,విష్ణువులను ఆరాధించడం విశేష ఫల దాయకమన్నారు. ఈ మాసం శరదృతువులో వచ్చే ఎనిమిదవ మాసమని,చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలిసిన రోజు కావున ఈ నెలకు కార్తీకము అని పేరు వచ్చిందని,ఈ మాసంలో చేసే పూజలు,వ్రతాలు మనకు అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదిస్తాయన్నారు.ఈ మాసంలో చేసే కర్మలు జన్మజన్మల పాపాలను తొలగిస్తాయని, మాసంలో నిష్ఠతో భక్తి చేస్తే మోక్షం లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయని వక్కాణించారు.కార్తీక మాసంలో చేసే పూజలు, వ్రతాలను శాస్త్రోక్తంగా చేయాలని,భక్తితో చేసే కర్మలకు మాత్రమే ఫలితం ఉంటుందని వివరించారు. కార్తీక మాసంలో చేయాల్సిన సత్కర్మలలో ... నదీ స్నానం,తిల దానం,అన్నదానం, వన భోజనం,దీప దానం,పురాణ శ్రవణం, కార్తీక పురాణ అంతర్గత వైవిధ్య సందర్భోచిత కథలను,భక్తాగ్రేశారుడు శేషప్ప విరచిత నరసింహ శతక పద్యాలను ఉదాహరిస్తూ,ఆబాల గోపాలంను అలరించారు.చేసిన పాపాలన్నీ కేవలం కార్తీకంలో చేసే సత్కర్మ ద్వారా తొలగి పోయి,సద్గతి ప్రాప్తించగలదని పురాణ అంతర్గత అంశాలను ఉదాహరించారు.అశేష భక్త జనం శ్రోతలుగా పాల్గొన్నారు.




## ఎంపిడిఓను సన్మానించిన కార్యదర్శులు,సిబ్బంది



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో నుతనంగా ఎంపిడిఓగా భాధ్యతలను స్వికరించిన సిహెచ్ గణేష్ ను మండల పంచాయతీ కార్యదర్శులు,కార్యలయ సిబ్బంది మంగళవారం శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలోసీనియర్ అసిస్టెంట్ లక్ష్మయ్య,కార్యదర్శులు గుగ్గిల నవిన్,గుడురు శ్రీకాంత్,రాంపల్లి రవళి,బోద్దుల సరిత,కుడుముల రాకేశ్,బుర్ల నిరోష,గజె రాజశేఖర్,పాలేపు రమేష్,పుల్ల రామకృష్ణ,మహమ్మద్ హర్షద్,మండల సరిత,జిల్లా ప్రసాద్,సల్కం మహెంధర్,దౌడ ప్రవిణ్,పుదరి మనోజ్,కాముని నాని కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓను సన్మానించిన నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపెట్ గ్రామంలో,ఇబ్రహింపట్నం మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన ఎంపిడిఓ సిహెచ్ గణేష్‌ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కాశిరెడ్డి బస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి,నాయకులు దేశేట్టి జివన్ లు శాలువలతో వేరు వేరుగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో కార్యదర్శి సరిత,నాయకులు గుజ్జుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 28 :** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని కిరాణా దుకాణాలు, ప్లాస్టిక్ ఏజెన్సీలపై మున్సిపల్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకొని మొత్తం రూ. 8,000 జరిమానాలు విధించారు.అదేవిధంగా వ్యాపారులకు బట్ట సంచుల వినియోగం పై అవగాహన కల్పించారు. కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు మున్సిపల్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు. ఇకపై నిబంధనలు ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలతో పాటు దుకాణాలను సీజ్ చేసే చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపారులు తక్షణమే లైసెన్స్ పొందాలని సూచించారు. దుకాణాల ద్వారా వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని వ్యాపారులకు సూచించారు. లేనిపక్షంలో ఎస్ డబ్ల్యు ఎం-2019 చట్టం ప్రకారం జరిమానాలు విధించబడుతాయని కమిషనర్ హెచ్చరించారు.

# తనికి డ్యూటీలు ముందుకు తీసుకువస్తుంది

**-టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు డాకూరి రవి**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (28) :** ఉద్యోగ ఉపాధ్యాయుల దృష్టిని మరల్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తనికి డ్యూటీలు ముందుకు తీసుకువస్తుందనీ టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు డాకూరి రవి అన్నారు. మంగళవారం ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్ గ్రామంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వం పిఆర్సి



డి ఏ లు ఇవ్వకుండా వాటిని గురించి ఆలోచించే చర్చించే అవకాశం ఉపాధ్యాయ ఉద్యోగులకు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు నెలల్లోనే పిఆర్ ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ పిఆర్సి రేవు రిపోర్టు తెప్పించుకోలేదని ప్రభుత్వం ఏర్పడే నాటికి పెండింగ్లో ఉన్న మూడు డీఏలు 15 రోజుల్లో ఇస్తా అన్ని ఎన్నికల మ్యానుఫెస్టోలో హామీ ఇచ్చి తుంగలో తొక్కిందని ఇప్పుడు మరల ఐదు డిఏలు ఇవ్వాల్సి ఉండగా వారిని గురించి పట్టించుకోవడం లేదని, ఉపాధ్యాయులకు తనిఖీ బృందాల డ్యూటీని కేటాయిస్తుందనే విషయాల గురించి ఏ సంఘ నాయకుడు కూడా మాట్లాడడం లేదనీ ,ప్రభుత్వం వెంటనే పిఆర్సి డీఏలు ప్రకటించాలి విడుదల చేయాలి హెల్త్ పాలసీని ప్రకటించాలని లేనిపక్షంలో ప్రభుత్వంపై నిరసనలు తెలియజేస్తామని టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు రవి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సత్య స్వామి, ఉపాధ్యక్షులు భూక్య రాజేందర్ ,కే గౌతమి, కార్యదర్శులు పవన్ కళ్యాణ్, శంకర్ ,మౌనిక హర్ష శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

**-ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు**

**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 28 :** పోలీస్ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహనా పెంపోందించు కోవాలని జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షులు బోయినపెల్లి శ్రీధర్ రావు అన్నారు.జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీస్ కళాబృందం జగిత్యాల జిల్లా




టీం జగిత్యాలలో సూర్య గ్లోబల్ హైస్కూల్లో పోలీసు యొక్క చట్టాలు, సైబరు నేరాలను అరికట్టే విధానం గాంజా నిర్మూలనపై పాటల ద్వారా పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు మాట్లాడుతూ పిల్లలు ఉన్నతమైన చదువులు చదువుకొని అమ్మ, నాన్నకు మంచి పేరు తేవాలని అఖంక్షించారు. సంఘ విద్రోహ శక్తుల నుంచి దూరం గా ఉండాలని సూచించారు.మహిళల రక్షణ కోసం షీ టీం ఏ విధంగా పనిచేస్తోందో పోలీస్ కళాజాత బృందం వివరించారు.అలాగే విధినిర్వహణలో ఉన్న పోలీసు జవాన్లు వీర మరణం పొందిన ఔన్నత్యంపై పాటలు పాడి చైతన్యపరిచారు. పోలీస్ కళాబృందం సభ్యులు గడ్డం రమేష్,బీర్ పూర్,సూర్య గ్లోబల్ హై స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెట్రోల్ పంప్ స్థలంపై ఆరోపణలు అవాస్తవం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 28 :** జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ కూడలి వద్ద ఉన్న సర్వే నంబర్ 138 పెట్రోల్ పంప్ స్థలంపై మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని పెట్రోల్ పంప్ నిర్వహకుడు మంచాల కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం విరూపాక్షి గార్డెన్లో విలేకరులతో మాట్లాడుతూ తమ తాత దారం వీరమల్లయ్య 1952లో సర్వే నంబర్ 138లో 20 గుంటల స్థలాన్ని జగిత్యాల మున్సిపాలిటీ నుండి కిబాల ద్వారా రూ.2వేలకు కొనుగోలు చేసి, రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకున్నారన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులు ఈ స్థలంపై వస్తున్న ఫిర్యాదులు, ఆరోపణలతో మున్సిపల్ తీర్మాణం చేయడంతో స్థల యాజమానులుగా తాము హైకోర్టును ఆశ్రయించామన్నారు. హైకోర్టు తమను భూ యాజమాన్యం హక్కులను నిరూపించుకోవాలని ఆదేశించిందని, ఈ ఆదేశాలను హైకోర్టు డివిజన్ బెంచ్ కి అప్పీల్ చేసుకున్నామన్నారు. పరిశీలన అనంతరం 2008లో మున్సిపల్ తీర్మాణాన్ని సెటాసైడ్ చేయడం జరిగిందని, రెండు రిట్ పిటిషన్లకు సంబంధించి సింగిల్ జడ్జి



ఇచ్చిన తీర్పును అమలు చేయకూడదని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చిందని తెలిపారు. మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో సర్వేనంబర్.138లోని పెట్రోల్ పంప్ స్థలంపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. ఈ సమావేశంలో దారం గోపి, గొల్లపల్లి లక్ష్మణ్ గౌడ్, ఊటూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతర పోరాటం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 28 :** గల్ఫ్ కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతర పోరాటం చేస్తామని గల్ఫ్ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు గుగ్గిళ్ల రవి గౌడ్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో గల్ఫ్ జెఎసి కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గల్ఫ్ జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు గుగ్గిళ్ల రవి గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తెలంగాణ గల్ఫ్ కార్మికులు అటు గల్ఫ్ దేశాల్లో, ఇటు స్వరాష్ట్రంలో ఎదురుకుంటున్న అనేక సమస్యలు కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు ఇప్పటికి పరిష్కరించడంలో విఫలమయ్యాయని అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకువస్తున్న విదేశాల్లో ఉండి తిరిగి వచ్చిన కార్మికులకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలని జెఎసి ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల డిమాండ్ చేస్తూ, తమ భవిష్యత్ కార్యాచరణను త్వరలో విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్, ప్రవాస మిత్రా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైండ్ల రాజిరెడ్డి, భూత్కూరి కాంత, జెఎసి కార్యదర్శి తోట ధర్మేందర్, సీలవేరు శ్రీనివాస్, దామోదర్, నాయకులు చిలకూరి శ్రీనివాస్,మోహన్ రెడ్డి, గల్ఫ్ జేఏసీ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ హుండీ లెక్కింపు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,అక్టోబర్ 28 :** మెట్‌పల్లి మండలంలోని వెల్లుల శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో హుండీ లెక్కింపు మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధీనంలో జరుపుగా వివిధ సేవ టికెట్స్ ద్వారా రూ38,100, హుండీ ద్వారా రూ21,769 రాగ ఆలయ మొత్తం ఆదాయం రూ59,869 వచ్చినట్లు దేవాదాయ శాఖ జిల్లా డివిజన్ పరిశీలకులు రాజమొగిలి తెలిపారు. పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకివడానికి భక్తులు రావడంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా పర్యవేక్షణ చేసినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపారు.ఇందులో డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు,మ్యాత నర్సవ్వ, పాల్గొన్నారు.

## గల్ఫ్ సింగర్ రాజాగౌడ్‌ను సన్మానించిన మాజీ మంత్రి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,అక్టోబర్ 28 :** మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన కళాకారుడు ప్రస్తుత ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ ఇటీవలే దుబాయ్ వేదికగా మా గల్ఫ్ సంస్థ నిర్వహించిన కార్మిక గీతాలపనలో కార్మికుల కష్టాలపై గీతాన్ని ఆలపించగా రాజాగౌడ్‌కు మూడో సింగర్ అవార్డు దక్కింది.ఈ మేరకు ప్రముఖ సినీ గాయకుడు ఆస్కార్ అవార్డ్ గ్రహీత చంద్రబోస్ చేతుల మీదుగా రాజగౌడ్ అవార్డు తీసుకోగ మంగళవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజ్ గౌడ్ ను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.తన వంతుగా గల్ఫ్ కార్మికుల కష్టాలపై కృషి చేయాలనీ జీవన్ రెడ్డి అన్నారు.

## ప్రజల సౌకర్యార్థం బస్సు యాత్రలను పెంచాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, అక్టోబర్ 28 :** మెట్ పల్లి మండల ప్రయాణికుల రవాణాను దృష్టిలో ఉంచుకొని మెట్ పల్లి నుంచి వెల్లుల, జగ్గసాగర్,రామ లచ్చుక్కపేట మీదగా ఆత్మకూర్ వరకు బస్సు యాత్రలను పెంచి ప్రతి సోమవారం వేములవాడకు బస్సు ను పంపాలని డిపో మేనేజర్ దేవరాజ్ కు మంగళవారం ఆత్మకూర్ పలువురు నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రస్తుతం మెట్ పల్లి నుండి వెల్లుల్ల,జగ్గసాగర్, రామాలచ్చుక్కపేట, ఆత్మనగర్,ఆత్మకూర్ వరకు కేవలం 4 ట్రిప్ లు నడపడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్తున్నారని మండల గ్రామప్రజల రవాణాను దృష్టిలో ఉంచుకొని ఎక్కువ మొత్తంలో ట్రిప్ లు నడపాలని కోరుతూ ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం వేములవాడ రాజన్న క్షేత్రానికి మెట్ పల్లి నుండి ఆత్మకూర్,కథలాపూర్ మీదగా స్పెషల్ బస్సు నడపాలని డిపో మేనేజర్ ను కోరారు.ఈ కార్యక్రమం లో పిఏసిఎస్ చైర్మన్ కేసిరెడ్డి నవీన్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ లావణ్య అంజయ్య, నాయకులు చిట్యాల రాజారాం, దుద్దుల తిరుపతి,కాటిపెల్లి రాజారెడ్డి, కసాడి తిరుపతి, లక్కం రాజు, లక్కం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి మృతికి పలువురి సంతాపం



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ అక్టోబర్ 28 :** సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతికి హుజురాబాద్ కు చెందిన పలువురు ప్రముఖులు, రాజకీయ నేతలు సంతాపం తెలిపారు. మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు, బీజేపీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తదితరులు సత్యనారాయణ రావు మృతికి సంతాపం తెలిపారు. అలాగే ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధికా శ్రీనివాస్, వడ్లూరి విజయ్ కుమార్, ఆర్ కె రమేష్, మాజీ ఎంపిపి ఇరుమల్ల రాణి సురేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు (కన్నూరు), తొగరు సదానందం, చొల్లేటి కిషన్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, చింత శ్రీనివాస్, అపరాజ ముత్యం రాజు, ప్రతాప తిరుమల రెడ్డి, శాంతన్ రెడ్డి, కేశిరెడ్డి లావణ్య నరసింహ రెడ్డి, కళ్లేపల్లి రమాదేవి, ముక్క రమేష్, యాదగిరి నాయక్, వెనిశెట్టి కిషన్, పంజాల శ్రీధర్ తదితరులు సత్యనారాయణ రావు మృతికి సంతాపం తెలిపారు. కాగా పలువురు నేతలు సత్యనారాయణ రావు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఇక్కడి నుండి హైదరాబాద్ తరలివెళ్లారు. ఎమ్మెల్యే కౌశిక్ అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. అలాగే పలువురు సోషల్ మీడియాలో అయన మృతికి సంతాపం తెలిపారు.

# మహిళలు వేధింపులకు గురైతే షీ టీంకు సమాచారం ఇవ్వాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 28 :** మహిళలాలూ వేధింపులకు గురైతే నేరుగా షి టీంకు సమాచారం ఇవ్వాలని పెద్దపల్లి మహిళా పోలీస్ సీఐ పురుషోత్తమన్నారు. మంగళవారంరామగుండం సి.పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి, మహిళా పోలీస్ స్టేషన్ ముందు ఉన్న ప్రజలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జి,మరియు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ పురుషోత్తం మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా షీ టీమ్ ఇంచార్జి ఎస్సై లావణ్య మాట్లాడుతు మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్



మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని, సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి, తల్లి దండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు.ఈ కార్యక్రమం లో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై లు రవళి, రాజమణి , మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు

**-దళారి వ్యవస్థను రూపుమాపింది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**-ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, అక్టోబర్ 28 :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతే రాజుగా నిలుస్తున్నా డని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కాటన్ కార్పొరేషన్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండలం గొల్లపల్లి లో పరమేశ్వర ఆగ్రోస్ ప్రోడక్ట్ ప్రోడక్ట్ లిమిటెడ్ జింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కమాన్‌పూర్ మార్కెట్ కమిటి చైర్మన్ వైనాల రాజు, జాయింట్ కలెక్టర్ వేణు,డీ.ఎం.వో ప్రవీణ్ రెడ్డిలు ప్రారం భించారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ... రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని భారత దేశంలో ఎక్కడలేని విధంగా సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని అన్నారు.గత ప్రభుత్వాలు తాలుపేరా రైతు వద్ద నుండి ఐదు కిలోల వడ్లను కట్ చేసేవారని అటువంటి దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూపు మాపిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే



రైతన్నల ఇబ్బందులు తొలగిపోయాయని పేర్కొ న్నారు.08తేమశాతంతో రూ,8,110ల మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటిం చిందన్నారు .రైతులు పండించే పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పి స్తూ రైతులు నష్టపోకుండా ఆదుకుం టుందన్నారు.కిసాన్ కపాస్ పేరుతో యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ పద్దతిలో రైతులు పత్తి పంటను మద్దతు ధరకు విక్రాయిం చుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. ముందుగా కాపాస్ యాఫ్ ను డౌన్ లోడ్ చేసుకుని ఈ యాఫ్ ద్వారా సమీపంలోని జీన్నింగ్ మిల్లులో పత్తి పంటను విక్రాయించాల నుకుంటే స్లాట్ బుకింగ్ చేసుకోవడం ద్వారా ఏ రోజు, ఎన్ని గంటలకు పత్తి విక్రాయించాలనో తెలియజేస్తోంద న్నారు.ఈ నేపథ్యంలో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులు ప్రభుత్వం కల్పించే మద్దతు ధరకు పత్తి పంటను విక్రయించు కోవచ్చునని వెల్లడించారు.పత్తి పంట పండించే రైతులు ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని కోరారు.కౌలుదారులు మండల వ్యవసాయ శాఖ అధికారి నుండి కౌలు రైతు ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు,ఎంపీడీవో గంగాల లలిత మాజీ ఎంపీపీలు మల్యాల రాంచంద్రం గౌడ్, తోట చంద్రయ్య,మాజీ సర్పంచులు కటకం రవీందర్,ఆకుల ఓదెలు, శిలారపు అనిత మల్లయ్య,జీన్నింగ్ మిల్లు యజమాను కృష్ణ అగర్వాల్, ఏ.ఎం.సి కార్యదర్శి సురేందర్ గిరిధవార్ స్రవంతి,వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, డైరెక్టర్లు గుగులోతు ప్రవీణ్ నాయక్, సిద్ధం కృష్ణ,ఆరెల్లి శ్రీనివాస్,రొంపి కుంట వెంకన్నలతో పాటు మాజీ ఉప సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**చైర్మన్,అదనపు కలెక్టర్‌లకు సన్మానం**

కమాన్‌పూర్ ఏఎంసి చైర్మన్ వైనాల రాజు,ఈనగంటి భాస్కరరావు ఏఎంసి వైస్ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య గుగులోతు ప్రవీణ్ నాయక్ సిద్ధం కృష్ణ ,ఆర్ఎల్ఈ శ్రీనివాస్,గుమ్మడిఅదనపు కలెక్టర్ వేణుతోపాటు పలువురు రైతుల ను పరమేశ్వర ఆగ్రో ప్రోడక్ట్ జిన్ని లిమిటెడ్ యజమాని కృష్ణగర్వాల్ ఘనంగా సన్మానించారు.జిన్నింగ్ మిల్లులో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభానికి రాగా వీరిని ఘనంగా సన్మానించారు.

# పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

**-రక్తదానం చేసిన ప్రముఖ ఎన్నారై బొమ్మ కంటి సతీష్ కుమార్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, జర్నలిస్ట్ కొండ్లెపు జగదీష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆక్టోబర్ 28 :** పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సిరిసిల్ల లోని లక్ష్మీ కళ్యాణం మండపంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ బొమ్మ కంటి సతీష్ కుమార్ గుప్తా, వంగ గిరిధర్ రెడ్డి (51వ సారి),కొండ్లెపు జగదీష్ కలిసి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా వారికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సర్టిఫికెట్స్‌ను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు.

# మన్నెంపల్లి శివాలయం కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 28 :** తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలోని పురాతన శివాలయం దేవాలయం వున్నదిఅట్టి శివాలయనికి కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు జేజేల సంపత్ సభ అధ్యక్షతన ముఖ్య అతిథిగా బ్లాక్ అధ్యక్షులు సుదగోని లక్ష్మి నారాయణ గౌడ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు కలిసి గ్రామం లోని పురాతన శివాలయ దేవాలయం కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మేడి అంజయ్య చేర్మెన్ గా, డైరెక్టర్స్ గా రావుల శ్రీనివాస్ గౌడ్, సానగొండ నర్సింహా స్వామి,మారకొండ వెంకటేశ్వర్లు,దుర్గం మధునయ్య శివాలయం అభివృద్ధి కి ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమం లో మండలం ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి, ఉపాధ్యక్షులు నాంపల్లి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సానగొండ సంపత్, బీసీ సెల్ అధ్యక్షులు సుదగోని పరశురాముల గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జాఫర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోదర చరణ్ కుమార్,కిసాన్ సెల్ అధ్యక్షులు తాళ్లపల్లి కొమురయ్య, నాయకులు బుర్ర కనుకయ్య గౌడ్,మాజీ అధ్యక్షులు పార్నంది దుర్గయ్య, కొయ్యేడ సమ్మయ్య గౌడ్, గుంటి అయ్యోధ్య,గుంటి శ్రీనివాస్,రావుల కృష్ణ గౌడ్,తాళ్లపల్లి కిరణ్ గౌడ్, బూడిద శ్రీనివాస్,కొయ్యేడ తిరుపతి గౌడ్,అశోద రాజమల్లు,నాయకులు పాలుగొని శివాలయం కమిటీని శాలువాలతో సన్మానం చెయ్యడం జరిగింది. కమిటీ చేర్మెన్, డైరెక్టర్స్ మపై బాధ్యత పెట్టినందుకు గౌరవ మానకొండూర్ ఎం ఎల్ ఏ, డీసీసీ అధ్యక్షులు కవ్వంపెల్లి సత్యనారాయణ గారికి, బ్లాక్ అధ్యక్షులు సుదగోని లక్ష్మినారాయణ గౌడ్ గారికి, మండల అధ్యక్షులు బండారి రమేష్ గౌడ్ గారికి, గ్రామ శాఖ అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాము.

# పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి

**-10 మంది అదుపులో రూ.22,050 నగదు,5 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**చురకలు ప్రతినిధి కోరుట్ల,అక్టోబర్ 28 :** కోరుట్ల పట్టణంలోని అష్టలక్ష్మి ఆలయం సమీపంలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం ఆధారంగా సీసీఎస్ పోలీసులు మంగళవారం దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.22,050 నగదు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.తదనంతరం వారిని విచారణ నిమిత్తం కోరుట్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగుతోందని తెలిపారు. పేకాట ఆడిన వారిపై, అలాగే పేకాట స్థావరాలు ఏర్పాటు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గెలుపు బాటలో వెలిచాల ప్యానల్

**- అర్బన్ బ్యాంకు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న నిర్మల భరోసా ప్యానల్**
**-అర్బన్ బ్యాంక్ అభివృద్ధిలో జగపతిరావుది ప్రత్యేక ముద్ర**
**- ప్రతి చోటా జగపతిరావు చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తున్న ఓటర్లు**
**-అర్బన్ బ్యాంకు సభ్యుల నుంచి అనూహ్య మద్దతు**
**-జగిత్యాలలో విస్తృత ప్రచారం**



**చురకలు విలేఖరి,జగిత్యాల, అక్టోబర్, 28 :** కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్యానెల్ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. ఘనవిజయం సాధించే దిశగా రోజురోజుకు బ్యాంకు సభ్యుల నుంచి అనుహ్య మద్దతు లభిస్తోంది. వెలిచాల మద్దతిస్తున్న ప్యానల్ గెలుపుతోనే అర్బన్ బ్యాంకు మహర్దశ లభిస్తుందని సంఘీభావం ప్రకటిస్తున్నారు. ప్యానల్ అభ్యర్థులకు కచ్చితంగా ఓటు వేసి గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావు స్వయంగా ఒక ప్యానెల్ ను ఏర్పాటు చేశారు. నీతిమంతంగా నిజాయితీగా అర్బన్ బ్యాంకు అభివృద్ధికి పాటుపడాలనే పట్టుదలతో తన వంతుగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రత్యేకంగా జగిత్యాల ప్రాంతంలో రాజేందర్ రావు తండ్రి వెలిచాల జగపతిరావు పేరు తెలియని వారు లేరు. కరీంనగర్ రత్నం బ్యాంకు అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారు. బ్యాంక్ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారు. నిజాయితీగా నీతిమంతంగా సేవలందించేలా తన ప్యానల్‌ను నాలుగు సార్లు గెలిపించుకున్నారు. గతంలో 1972 నుంచి 1977 వరకు జగిత్యాల ఎమ్మెల్యేగా జగపతిరావు పనిచేశారు. జగపతిరావు ఈ ప్రాంతం అభివృద్ధికి విశేష కృషి చేశారు. నాడు తాగునీటి కోసం అష్ట కష్టాలు పడుతున్న ప్రజానీకానికి అండగా నిలిచారు. జగిత్యాల నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్తు వెలుగులు అందించిన ఘనత జగపతిరావు గారిదే. ఇండ్లలో దీపాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న పేద ప్రజల ఇండ్లలో కరెంటు వెలుగులు నింపారు. సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించి గ్రామ గ్రామానా విద్యుత్ సౌకర్యం పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. దీంతోపాటు ఈ ప్రాంత రైతాంగం సంక్షేమం కోసం కొత్త కొత్త పరిశోధనలు అందించేందుకు దోహదపడేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అప్పటి పాలకులను ఒప్పించి పొలాస వ్యవసాయ క్షేత్రం ఇక్కడ ఏర్పాటు చేయించారు. తద్వారా పొలాస వ్యవసాయ క్షేత్రం ద్వారా పరిశోధనలు కొత్త కొత్త వంగడాల రూపకల్పనకు ఎంతో ధోహదపడుతున్నది. ఈ ప్రాంత రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి చెందాలనీ వెన్నుదన్నుగా నిలిచారు జగపతి రావు. ఇప్పటికీ రైతులు ప్రజల్లో జగపతి రావు పేరు చిరస్మరణీయంగా నిలిచిపోయింది. ఇప్పటికి ప్రజలు జగపతిరావును గుర్తు చేస్తున్నారంటే ఆయన చేసిన అభివృద్ధి ముద్ర ప్రత్యేకమైనది. జగిత్యాల ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటుగా మార్క్ఫెడ్ సంస్థకు ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చారు. అనేకమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగులు ప్రసరించేలా చేశారు.

**తండ్రి బాటలో తనయుడు..**

అంతేకాకుండా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను సాధించుకొని కుల మతాలకతీతంగా వెలిచాల జగపతిరావు నాయకుడిగా, ప్రజల మనిషిగా..ప్రజల ఆత్మబంధువుగా ముందుండి రాజకీయాలను నడిపించారు. అప్పటి పాలకులను మెప్పించి ఒప్పించి తన ప్రజల కోసం పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు మంజూరు చేయించారు. అదేవిధంగా నాడు కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఆవిర్భావంలో జగపతిరావు చేసిన కృషి నేడు సత్ఫలితాలను ఇస్తున్నది. బ్యాంక్ అభివృద్ధిలోనూ ప్రత్యేక కృషి ఉంది. నాలుగు సార్లు సొంతంగా ప్యానల్ ను ఏర్పాటు చేసి గెలిపించుకున్న ఘనత జగపతిరావుకి దక్కుతుంది. అదే ఒరవడితో ఆయన కుమారుడు వెలిచాల రాజేందర్ రావు తనదైన శైలిలో అన్ని వర్గాల వారితో మమేకమవు తున్నారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ అండగా ఉంటున్నారు. వారి సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారు. కరీంనగర్ డిసిసి అధ్యక్ష పదవ రేసులోనూ ముందంజలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలు పుష్కరకాలం తర్వాత జరుగుతున్నాయి. దీంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వెలిచాల రాజేందర్ రావ్ ప్రత్యేకంగా ఒక ప్యానల్ ఏర్పాటు చేశారు. నీతిమంతంగా నిజాయితీగా అంకితభావం పట్టుదల సామాజిక చేసే వారిని ఒక ప్యానెల్‌గా ఏర్పాటు చేశారు. తన తండ్రి జగపతిరావు బాటలో రాజేంద్రరావు నడుస్తున్నారు. తాను ప్రతిపాదించిన ప్యానల్ అభ్యర్థులు విజయం సాధించేందుకు పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రత్యేక ఒరవడితో ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ ప్యానల్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. తమ బ్యాంకు అభ్యర్థులను ఎందుకు గెలిపించాలనే అవసరం పై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు. బ్యాంకు అభివృద్ధికి పాటుపడతారని ఎలాంటి అవినీతికి తావివ్వకుండా కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా తమ ఫ్యానల్ నడిపిస్తుందని, డిపాజిటర్ల నమ్మకాలను వమ్ము చేయరని స్పష్టం చేస్తున్నారు. ఇప్పుడున్న డిపాజిట్లను మూడింతలు పెంచుతామని నాలుగు కొత్త బ్రాంచ్ నుండి ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నారు. చిన్న అవినీతి మరక అంటకుండా బ్యాంకును అభివృద్ధి బాటలో నడిపిస్తామని రాజేందర్ రావు చెబుతున్నారు. కరీంనగర్,గంగాధర, జగిత్యాల ప్రాంతాల్లో స్వయంగా పర్యటిస్తూ, తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

**జగిత్యాలలో విస్తృత ప్రచారం..**

ఈ నేపథ్యంలో...కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంతో పాటు రోటరీ పార్క్, శ్రీ కాసుగంటి నారాయణరావు కళాశాల మైదానం, హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతాల్లోని వాకర్స్ అసోసియేషన్ బృందాలను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేకంగా కలిశారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ప్యానల్ అభ్యర్థుల వ్యక్తిత్వం చూసి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గతంలో అవినీతి ఆరోపణలు ప్రత్యారోపణలు పనులు చేసుకున్న వారే మళ్లీ ఓటర్ల ముందుకు వచ్చి ఓట్లు అడగడం వింతగా ఉందని వారికి వివరించారు. తాము మంచి ప్యానెల్ ఏర్పాటు చేశామని వారిని ఆదరించాలని రాజేందర్ కోరారు. నీతిమంతమైన పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మద్దతుతో ఈ నియోజకవర్గ నుంచి నుంచి గాదె కార్తీక్, కూసరి అనిల్ ను తమ ప్యానెల్ లో అవకాశం కల్పించామని వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మద్దతు తమకు జగిత్యాల ప్రాంతంలో ఎంతో బలం వచ్చిందనీ, తమ ప్యానెల్ అభ్యర్థులు విజయం సాధించేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ తో పాటు అదనంగా జగిత్యాల ప్రాంత అర్బన్ బ్యాంక్ ఓటర్ల సభ్యుల సహకారంతో తమ ప్యానెల్ ఘన విజయం సాధించి తీరుతుందని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఆయా ప్రాంతాల్లో వాకర్స్ ను కలిసి ప్రచారం నిర్వహించారు జగిత్యాలకు చెందిన గాదె కార్తీక్, వేణుగోపాల్ కూసరి అనిల్ కుమార్ తోపాటు తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని వెలిచాల రాజేందర్ రావ్ విజ్ఞప్తి చేశారు.

## కమాన్‌పూర్ ఎంపీడీవోగా ప్రియాంక



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 28 :** కమాన్‌పూర్ ఎంపీడీవోగా సాదినేని ప్రియాంకను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జడ్పీ సీఈవో నరేందర్‌లు ఉత్తర్వులను మంగళవారం విడుదల చేశారు. ఇక్కడ ఎంపీడీవో గా పనిచేస్తూ డిప్యూటేషన్ పై శ్రీనివాస్ వెళ్లగా అతని పెద్దపల్లిలోనే యధావిధిగా పెద్దపల్లి ఎంపీడీవోగా నియమించారు. అలాగే ఇక్కడ ఇన్చార్జి ఎంపీడీవోగా పనిచేసిన గంగాల లలితను యధావిధిగా ముత్తారం మండలానికి నియమించి నట్లు సమాచారం. కమాన్‌పూర్ ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్‌గా పని చేస్తున్న సురేష్‌ను కమాన్‌పూర్‌కు పంపిస్తున్నట్లు తెలిసింది. కాగా పెద్దపల్లి జిల్లాలో ముగ్గురు ఎంపీడీవోలు రాగా బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

## నా భర్తను బతికించండి దాతలారా సహాయం చేయండి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆక్టోబర్ 28 :** ఉన్న ఊరిలో ఉపాధి కరువై కుటుంబంను పోషించడం కోసం దుబాయ్ దేశం వెళ్లిన ఎల్లారెడ్డిపేటకు చెందిన ఓ యువకుడు దుబాయ్ దేశంలో అనారోగ్యంకు గురైన మహేందర్ దీనగాథ ఇది ఎల్లారెడ్డిపేటకు చెందిన బాల మహేందర్ (43) బతుకు దెరువు కోసం దుబాయ్ దేశానికి METAC జనరల్ కాంట్రాక్టింగ్ కంపెనీ లో లేబర్ వీసాపై వెళ్ళాడు. వెళ్లిన కొద్ది రోజులకు అనారోగ్యం బారిన పడినాడు. కంపెనీ వారే సుమారు 50 లక్షల వరకు ఖర్చు పెట్టారు. మహేందర్ కు భార్య బాల సంధ్య,ఇద్దరు పిల్లలు సాయి ప్రణీత, (16) వినయ్ కుమార్ (14)ఉన్నారు. బాల సంధ్య బీడీలు చూడుతూ కుటుంబాన్ని పోషిస్తుంది. సాయి ప్రణీత ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వీర్నపల్లి మోడల్ స్కూల్ లో చదువుతుంది. కుమారుడు వినయ్ కుమార్ ఎల్లారెడ్డిపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. మహేందర్ తల్లి బాల బాల్ లక్ష్మి గత 16 నెలల క్రితం క్యాన్సర్ వ్యాది తో బాధపడుతూ చనిపోయింది. తండ్రి బాల మల్లేశం గత ఎనిమిది నెలల క్రితం పక్షవాతంకు గురై చనిపోయాడు. తండ్రి చనిపోయిన నెల రోజులకే దుబాయ్‌లో మహేందర్ అనారోగ్యంకు గురై దుబాయ్‌లోని సౌదీ జర్మన్ హాస్పిటల్ లో మూడు నెలలకు పైగా కంపెనీ డబ్బులు లక్షలాది రూపాయలు వెచ్చించి చికిత్స చేయించింది. మూడు నెలల పాటు మహేందర్ కోమాలోనే ఉన్నాడని కంపెనీ నుండి ప్రతిరోజూ ఫోన్ ద్వారా ఆరోగ్య పరిస్థితి వివరించారని మహేందర్ కుటుంబసభ్యులు తెలిపారు. ఇంకా ఆరోగ్యం కుదుట పడలేదని చికిత్స కోసం స్వగ్రామంకు పంపిస్తున్నట్లు కంపెనీ యాజమాన్యం ఫోన్ ద్వారా సమాచారం అందించగా మహేందర్ తమ్ముడు బాల పూర్ణ చందర్ మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు మహేందర్ ను తీసుకురావడానికి వెళ్ళాడు. బుధవారం ఉదయం ఆరు గంటలకు మహేందర్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకోనున్నారు. అక్కడి నుండి మహేందర్ ను ప్రత్యేక అంబులెన్సు లో చికిత్స నిమిత్తం అస్పత్రికి తరలించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంబులెన్సు కు కూడా చేతిలో చిల్లిగవ్వ లేక తెలిసిన వారి వద్ద సుమారు 40 వేల రూపాయలు అంబులెన్సు కోసం అప్పు తీసుకువెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దాతలు, మానవతావాదులు స్పందించి మహేందర్ చికిత్స కోసం 9640048582, 9573118869 కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని మహేందర్ కుటుంబ సభ్యులు వేడుకున్నారు.

## నూతన ఎంపీడీఓకు సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,అక్టోబర్ 28 :** మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడీఓ గా మోత్కురి సురేష్ బాధ్యతలను చేపట్టారు. ఇటీవలే గ్రూప్ -1 పరీక్షలో నియామకమై మంత్రి సీతక్క చేతుల మీదగా నియామక పత్రం అందుకోని ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించగా మండల కార్యాలయ సిబ్బంది, గ్రామాల కార్యదర్శిలు మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## దమ్మన్నపేట అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన



**చురకలు విలేకరి, గొల్లపల్లి, అక్టోబర్ 28 :** గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట అంగన్వాడి కేంద్రంలో మంగళవారం అన్నప్రాసన నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ జానకి పిల్ల ల తల్లిదండ్రులకు బాలింతలకు ఆరోగ్య సూత్రాల మీద అవగాహన కల్పించారు. అలాగే ఆకు కూరగాయలలో గల పోషకాలు వాటి ప్రాధాన్యత, ప్రాముఖ్యత గురించి వివరించారు. వైద్యుల సూచనలు మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రజిత ఆయా బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 28 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీలో డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నాచురోపతి ఆయుర్వేద వైద్య శిబిరంను కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మంగళవారం సందర్శించారు. డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు సెంటినరీ కాలనీలోని డాక్టర్ శరణ్య నేచర్ క్యూర్ హెల్త్ కేర్ సెంటర్ నందు నిర్వహించిన నాచురోపతి మరియు ఆయుర్వేద ఉచిత మెడికల్ క్యాంప్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ సందర్శించి ఈ శిబిరంలో సేవలు అందించిన డాక్టర్ శరణ్య యాదవ్ ,



డాక్టర్ శ్రీనివాస్ మరియు వారి వైద్య బృందం సుమారు 150 మందికి ఉచిత వైద్య సేవలు అందించి, అవసరమైన మందులు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అని తెలిపారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి సహజ వైద్య విధానాలు ఎంతో ఉపయోగకరమని నమ్ముతాను. నాచురోపతి మరియు ఆయుర్వేదం మన శరీరాన్ని రసాయన రహిత పద్ధతిలో ఆరోగ్యంగా ఉంచే శాస్త్రాలు. ఈ ప్రకృతి వైద్యాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రాచుర్యం చేయాల్సిన అవసరం ఉంది అన్నారు.అలాగే ఆయన డాక్టర్ శరణ్య యాదవ్ సేవా భావాన్ని ప్రశంసిస్తూ గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి అంకితభావంతో పనిచేస్తున్న డాక్టర్ శరణ్య యాదవ్ మరియు వారి బృందం నిజమైన ప్రజా సేవకులు అని అభినందించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే తపనతో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం సమాజానికి ఎంతో ఉపయోగకరం అన్నారు.వైద్య సేవల పట్ల వారి కృషిని ఆయన అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేసే ప్రతి ఒక్కరికి మన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# హుజురాబాద్‌లో అమరవీరుల సంస్మరణ సైకిల్ ర్యాలీ

**-పాల్గొన్న అధికారులు**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 28 :** అమరవీరుల సంస్మరణ కార్యక్రమం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీలో ఏసీపి మాధవి,సిఐ కరుణాకర్, మునిసిపల్ కమిషనర్ కే సమ్మయ్య, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎసిపి మాధవి మాట్లాడు తూ సమాజంలో శాంతిభద్రతల



పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఎంతోమంది పోలీసు సిబ్బంది అధికారులు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తమ ప్రాణాలను కుటుంబాలను పణంగా పెట్టారని గుర్తు చేశారు.ఎంతోమంది నక్సలైట్ల దురాగతాలకు,మందు పాతరలకు,తూటాలకు బలయ్యారని అన్నారు.వారి ధైర్య సాహసాలను ప్రజలు ఏనాడు మరిచిపోరని అన్నారు. ఏదైనా సాధించాలన్న ప్రజాస్వామ్యంతోనే సాధ్యమని ఆమె గుర్తు చేశారు.ప్రజలు స్వేచ్ఛ స్వాతంత్రాలు అనుభవిస్తున్నారంటే అది ప్రజాస్వామ్యం గొప్పతనమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు,సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, సభ్యులు పాల్గొన్నారు.

# వంగర గురుకుల విద్యార్థిని శ్రీ వర్షితది ప్రభుత్వ హత్యే

**-శాతవాహన యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నేత చందమల చైతన్య**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 28 :**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గురుకుల పాఠశాలలో ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన శ్రీ వర్షిత ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే నని శాతవాహన యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నేత చందమల చైతన్య ఆరోపించారు.మంగళవారం ఆయన హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో వర్షిత కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శ్రీ వర్షిత ఆత్మహత్యకు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్,సిబ్బంది కారణమని ఆరోపించారు.ప్రభుత్వం ఈ విషయమై సమగ్ర దర్యాప్తు చేయాలని, ఇందుకు కారకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం గురుకుల పాఠశాలలను, ప్రభుత్వ విద్యను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, బడ్జెట్ కేటాయించడం లేదని, తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని,ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు అన్యాయం




జరుగుతోం దని, ఎంతోమంది విద్యార్థులు చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం మృతిచెందిన విద్యార్థినికి వెంటనే ఎక్స్గ్రేషియా చెల్లిం చాలని,అలాగే బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో విద్యార్థి నాయకులు అరుణ్,రాకేష్, అశోక్, సురేష్,విక్రమ్, వినయ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపిడిఓలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి)అక్టోబర్ 28 :** గ్రూప్ -1 నియామకాల లో భాగంగా పెద్దపెల్లి జిల్లాకు కేటాయించిన 3 ఎంపిడిఓలు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాద పూర్వకంగా కలిశారు.గ్రూప్ 1 ఫలితాలలో 509 ర్యాంకు సాధించిన కరీంనగర్ కు



చెందిన కంకణాకల శ్రీజా రెడ్డి, 609 ర్యాంకు సాధించిన జగిత్యాలకు చెందిన వేముల సుమ లత, 446 ర్యాంకు సాధించిన కరీంనగర్ జిల్లాకు చెందిన సాదినేని ప్రియాంక లను పెద్దపెల్లి జిల్లా కేడర్ కు కేటాయించడం జరిగింది.కంకణాల శ్రీజ రెడ్డి ను మంథని ఎంపీడీవో గా, వేముల సుమ లతను అంతర్గాం ఎంపీడీవో గా, సాదినేని ప్రియాంక ను కమాన్ పూర్ ఎంపిడిఓ గా కలెక్టర్ కేటాయించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టీకాలను వినియోగించుకోవాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,అక్టోబర్ 28 :** మెట్‌పల్లి మండల మెట్లచిట్టపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పశువైద్యాధికారి డా॥అశ్విని సమక్షంలో నిర్వహించారు.ఈ మేరకు టీకాల కార్యక్రమాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ డా॥నరేశ్ ఆకస్మిక తనిఖీ జరుపగా పశువుల రక్షణ కోసం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పాడి రైతులకు టీకాలపై అవగాహనా కల్పించి కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలికుంటు నివారణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డా వి.అశ్విని సహాయక సిబ్బంది ఖాజా ఫక్రుద్దీన్, రజిని, రైతులు పాల్గొన్నారు.

## పశు సంరక్షణకై ఉచిత టీకాలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,అక్టోబర్ 28 :** పశువుల సంరక్షణకై పాడి రైతులు ఉచిత టీకాలు వేయించాలని పశు వైద్య,సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భోనగిరి నరేష్ అన్నారు. ఈ మేరకు మండలంలోని సత్తక్కపల్లి గ్రామంలో పశువైద్య,పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ డా.భోనగిరి నరేష్ సందర్శించారు. అనంతరం డాక్టర్ నరేష్ పాడి రైతులతో మాట్లాడుతూ గాలికుంటు టీకాల ద్వారా పశువులకు వ్యాధుల నుండి రక్షణ లభించడమే కాకుండా వాటి ఉత్పాదకతలో కూడా మెరుగుదల కలుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి అపోహలు నమ్మకుండా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలికుంటు నివారణ కార్యక్రమంని వినియోగించుకొని ప్రతిఒక్కరు వ్యాధి నిర్మూలనకు తోడ్పాడలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, పశు వైద్య సహాయక సిబ్బంది రమణయ్య, గంగాధర్, రమాదేవి ఆఫీస్ సబ్ ఆర్డినేట్ చిరంజన్, దిలీప్, మోహన్, పాడి రైతులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ




**చురకలు విలేకరి, కొడిమ్యాల, అక్టోబర్ 28 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మాదకద్రవ్యాల పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల నిర్మూలనలో ముందుండి దేశాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ డా. పి. తిరుపతి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. భాస్కర్, 1098 సూపర్ వైజర్ ఎస్.అశోక్,ఐసిడిసి సూపర్ వైజర్ ఉమ, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, అధ్యాపకులు,ఆఫీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ భవిష్యత్ వెలిచాల ప్యానెల్ గెలుపుపైనే..!

**-ప్యానెల్‌కు పెరుగుతున్న అనూహ్య మద్దతు**
**-అర్బన్ బ్యాంకు మెంబర్లలో మంచి ఆదరణ**
**-వినూత్న రీతిలో వెలిచాల ప్యానల్ ప్రచార పర్వం**



**చురకలు విలేఖరి, కరీంనగర్, అక్టోబర్, 28 :** కాంగ్రెస్‌పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో అర్బన్ బ్యాంక్ ఎన్నికల బరిలోకి దిగిన నిర్మల భరోసా ప్యానల్ కు రోజురోజుకు అనూహ్యంగా మద్దతు పెరుగుతున్నది. ప్రచారపర్వం వినూత్న రీతిలో కొనసాగుతున్నది. తమ ప్యానెల్‌ను ఎందుకు గెలిపించాల్సిన అవసరం ఉందో అర్బన్ బ్యాంక్ మెంబర్లకు ఆకట్టుకునే రీతిలో అవగాహన కల్పిస్తున్నారు రాజేందర్ రావు. దీంతో సీనియర్ నేతలు..పోటీలో ఉన్నవారు.. అర్బన్ బ్యాంక్ మెంబర్లు ఆలోచనలో పడుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్మల భరోసా ప్యానల్‌కు సంఘీభావం ప్రకటిస్తున్నారు. తాజాగా మంగళవారం నామినేషన్లు వేసి బరిలో నిలిచిన ఇద్దరు రాజేందర్‌రావు ప్యానల్‌కు మద్దతు ప్రకటించారు. ధరణికోట దామోదర్, యాగండ్ల రవి ఇటీవల అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేశారు. ధరణికోట దామోదర్, యాగండ్ల రవి ముందుకొచ్చి వెలిచాల రాజేందర్ సమక్షంలో నిర్మల భరోసా ప్యానల్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వీరితో పాటు సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్లో పని చేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దిండిగాల మధు తన సంపూర్ణ మద్దతును వెలిచాల రాజేందర్ రావు ప్యానల్‌కు ప్రకటించారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో అర్బన్ బ్యాంకు అభివృద్ధి చెందుతుందనీ, అభ్యర్థుల వ్యక్తిత్వం గుణగణాలు చూసి మద్దతు ప్రకటించామని ధరణికోట దామోదర్ యాగండ్ల రవి, దిండిగాల మధు పేర్కొన్నారు. రాజేందర్ రావ్ బలపరుస్తున్న ప్యానెల్ కచ్చితంగా గెలిచి తీరుతుందని రాజేందర్ రావు ఆధ్వర్యం లో అర్బన్ బ్యాంకుకు మహర్దశ వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. వీరితోపాటు బీర్పూర్ నాగేశ్వరరావు చిలుక హనుమంత రెడ్డి పాల్గొన్నారు. నామినేషన్ వేసిన ఇద్దరు అభ్యర్థుల పాటు సీనియర్ కాంగ్రెస్ నేత తమ ప్యానెల్‌కు మద్దతు ప్రకటించడం పట్ల రాజేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. తమ ప్యానెల్ గెలుపు దాదాపు ఖాయమైందని సీనియర్ నేతలు.. పోటీలో ఉన్నవారు.. అర్బన్ బ్యాంకు మెంబర్ల నుంచి తమకు రోజురోజుకు మద్దతు పెరుగుతున్నదనీ, సపోర్ట్ గా ముందుకు వస్తున్న వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. తమ ప్యానెల్ గెలుపు అర్బన్ బ్యాంకు మలుపుకు సంకేతమని రాజేందర్ రావు తెలిపారు. తమ ప్యానెల్ గెలుపు పైనే అర్బన్ బ్యాంక్ భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రతిజ్ఞ



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 28 :** మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణం లోని సవ్య బాలికలజూనియర్ కళాశాలలో మంగళవారం డ్రగ్స్ నిర్మూలనకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అధికారి సామల రాజేశం మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల ప్రస్తుత యువత పక్కదారి పట్టే అవకాశాలు చాలా ఉన్నాయని, నేటి బాలలే రేపటి పౌరులు అన్న ఉద్దేశంతో నేటి విద్యార్థినులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. డ్రగ్స్ వల్ల విద్యార్థులు, పౌరులు తమ వ్యక్తిగత అభివృద్ధిని కోల్పోవడం అలాగే డ్రగ్స్ అలవాటు పడిన వారు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. నసా ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా విద్యార్థినులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కనితా రాణి, కళాశాల ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్, కరెస్పాండెంట్ శ్రీపాద నరేశ్, అంగన్వాడి టీచర్ పద్మ, విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్..పేద ప్రజలకు మోడీ వరం

**-బిజెపి అధ్యక్షుడు కొయ్యడ సతీష్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 28 :** ఉచిత గ్యాస్ పథకం పేద ప్రజలకు మోడీ ఇచ్చిన వరం అని కమాన్ పూర్ మండల బిజెపి అధ్యక్షుడు కొయ్యడ సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమాన్‌పూర్, మండలంలోని పేద కుటుంబాలకు ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో అభినందనీయమని బీజేపీ మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తోందన్నారు. ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్ అందించడం వల్ల పేద మహిళలు పొగరహిత వంటకు అలవాటు పడతారు. ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి, పర్యావరణం శుభ్రంగా ఉంటుంది. ఇంధనం కోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. ఇది గ్రామీణ మహిళల జీవితంలో నిజమైన మార్పు తీసుకువచ్చే పథకం అని పేర్కొన్నారు. కమాన్‌పూర్ మండలం లోని అర్హులైన పేద కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమీప గ్యాస్ ఏజెన్సీ లేదా గ్రామ వలంటీర్ ద్వారా ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కోసం వెంటనే దరఖాస్తులు స్థానిక చంద్ర గ్యాస్ కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్ద గల కార్యాలయంలో సమర్పించు కోవాలని పిలుపు నిచ్చారు. అలాగే ఈ పథకం గురించి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు బీజేపీ స్థానిక నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. "ప్రతి పేదింట్లో గ్యాస్ చెల్లాచెదరుగా కాకుండా వెలుగుతో మెరవాలి" అన్న లక్ష్యంతో పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు సహాయం చేస్తారని సతీష్ తెలిపారు. గ్యాస్ కనెక్షన్ కావాల్సినవారు ఆధార్ కార్డు రేషన్ కార్డు బ్యాంకు బుక్ కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఓటర్ ఐడి కార్డ్ మీ ఫోన్ నెంబర్ మహిళల పేరు మీద గ్యాస్ కనెక్షన్ ఇవ్వబడునని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# ఎంఐఎంను గెలిపిస్తే తెలంగాణ మాదిరిగా బిహార్‌లోనూ మైనారిటీ సంక్షేమం అమలు



**-బిహార్ ఎన్నికల ప్రచారంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**

**చురకలు విలేకరి, కరీంనగర్, అక్టోబర్ 28 :** ముస్లిం, మైనారిటీ వర్గాల సంక్షేమంలో తెలంగాణ మాదిరిగా బిహార్ ను అగ్రభాగాన నిలిపేందుకు బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ప్రత్యేక చొరవ తీసుకుంటారని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ బిహార్ లోని సీమాంచల్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు బిహార్ లోని కిషన్ గంజ్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి శమ్స్ అగాజ్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కిషన్ గంజ్ పరిధిలోని మొతిహార పంచాయితీ తాలూకా, హలమాల పంచాయితీ, బైర్ బన్నా పంచాయితీల పరిధిలో జిహెచ్ఎంసి కార్పొరేటర్లు ఫర్హాన్, డాక్టర్ ఖాసీంలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంఐఎం ఎమ్మెల్యేలను గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న మైనార్టీ సంక్షేమ పథకాలను బీహార్లోనూ ప్రవేశపెట్టేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తారని చెప్పారు. సీమాంచల్ ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం వందలాది కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం, విద్యార్థుల కోసం గురుకులాల ఏర్పాటు, విదేశీ విద్య కోసం నిధి ఏర్పాటు, పేద మైనార్టీ యువతుల వివాహం కోసం షాది ముబారక్ పథకాలను ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్నారు.





# 100% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేయాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణ జరగాలి**
**-నిరుపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి**
**-ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంపై అధికారుల తో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి), అక్టోబర్ 28 :** జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు క్షేత్రస్థాయిలో 100% ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్కింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్దిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డి.ఆర్.డి.ఓ. కాళిందినీ, డి.పి.ఓ. వీర బుచ్చయ్య, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.